

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం

25 డిసెంబర్ 2025 పేజీలు : 08




### రావి ఆకుపై లోకరక్షకుని

## సూక్ష్మ కళాచిత్రం

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :**

ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ డ్రాయింగ్ మాస్టర్ పచ్చా. పెంచలయ్య రావి ఆకుపై లోక రక్షకుడైన యేసుప్రభువు చిత్రాన్ని అద్భుతంగా గీశారు. ఈ చిత్రం చూపర్లను ఆకట్టుకుంటుంది.

### స్వార్థ ప్రయోజనాల కోసం

# ప్రజలను రెచ్చగొడితే ఊరుకోను

◆ **మంత్రి నారాయణ**




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

రాజకీయ ప్రయోజనాల కోసం కొంతమంది రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, వాళ్ళ మాటలు విని ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. బుధవారం నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, టిడ్కో, హౌసింగ్ అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పలు అంశాలపై చర్చ జరిగింది. పంటకాలువల పునరుద్ధరణపై దిశా నిర్దేశం చేసి.. ప్రజాదర్బార్‌లో వచ్చిన సమస్యను సత్వరం పరిష్కరించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఇళ్ళపట్టాల పంపిణీపై హౌసింగ్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చూడాలన్నారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. సమీక్షలో వరద ముప్పును తప్పించే అంశంపై కీలక చర్చ జరిపామని, పంట కాలువల ఆధునీకరణ పనుల్లో ఆక్రమణల తొలగింపులో మార్పులు చేసామన్నారు. దాంతో 80 శాతం ఇళ్ళు తొలగించాల్సిన అవసరం లేదని, ఇళ్ళు కోల్పోయే 20 శాతం మందిలో పేదలు ఉంటే ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొంత మంది రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, వాళ్ళమాటలు విని ఆందోళన చెందవద్దన్నారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చేస్తానన్నారు. పేదల అభ్యున్నతి చూడాలన్నదే తన అంతిమ లక్ష్యం అన్నారు. పేదలకు మా కుటుంబం అండ ఎప్పుడూ ఉంటుందని నిరుపేద పిల్లలకు మంచి విద్యను అందించాలని సంకల్పించానని తెలిపారు. మున్సిపల్ హైస్కూల్స్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేస్తున్నామని, ఇప్పటికే వీఆర్‌సిని అత్యున్నత ప్రమాణాలతో ప్రారంభించామన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి మరో 14 స్కూల్స్ ఆధునీకరణకు ముందుకొచ్చిన దాతలకు మంత్రి నారాయణ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. ఇంచార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. నగరానికి ముంపు ముప్పు తప్పించాలన్నదే నారాయణ లక్ష్యమన్నారు. దాని కోసం కాలువలను పునరుద్ధరించాలన్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా.. కాలువల మరమ్మతులకు రూ.50 కోట్లు మంజూరు చేయించారన్నారు. కాలువలపై ఆక్రమణల తొలగింపులో పేదలకు నష్టం జరక్కుండా నిర్ణయం తీసుకొన్నామన్నారు. చెప్పుడు మాటలు విని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఏడాదికి పది కోట్ల సొంత నిధి సంక్షేమానికే కేటాయించిన గొప్ప వ్యక్తి మంత్రి నారాయణ అని హర్షం వ్యక్తం చేశారు. సిటీలోని కార్పొరేషన్ హైస్కూల్స్‌లో చదువుతున్న పిల్లలకు సైకిళ్ళు ఉచితంగా అందిస్తున్నారని, నారాయణ విద్యాసంస్థల ద్వారా ఫౌండేషన్ కోర్స్ నిర్వహిస్తున్నారని రూప్ కుమార్ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో కమీషనర్ నందన్, ఆర్డీవో అనూష, ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, కార్పొరేటర్లు పొట్లూరి రామక్రిష్ణ, రవిచంద్ర, కరీముల్లా, కోఆప్షన్ మెంబర్ చాట్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

### జీసస్ ఆశీసులతో..

## ప్రజలు సంతోషంగా జీవించాలి

**ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి**



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :**

కరుణ, క్షమ, ప్రేమ, సహనం, దయాగుణం ప్రజలకు ఏసుక్రీస్తు తన జీవితం ద్వారా అందించిన మహోన్నత విలువలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం క్రిస్మస్ సందర్భంగా.. జిల్లా ప్రజలకు, క్రిస్టియన్ సోదరులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. బాధల్ని ఓర్చుకుని తనను నమ్మిన ప్రజల కష్టనష్టాల్లో భాగం పంచుకుని ప్రాణ త్యాగం చేసిన ఏసుక్రీస్తు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. కష్టంలోనే విజ్ఞానం వికసిస్తుందన్న సందేశాన్ని ఇచ్చి అందరినీ సన్మార్గం వైపు నడిపించారని చెప్పారు. సాటి మనిషికి చేతనైనంత సాయం, పొరుగు వారిపై ప్రేమ, ప్రతికార్యంలోనూ త్యాగం ఆయన చూపిన బాట అని, ప్రతి ఒక్కరూ క్రీస్తు మార్గంలో పయనించి సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. క్రీస్తు బోధనలు ఎప్పటికీ ఆచరణీయమని, ఆయన కృప, కరుణ అందరిపై ఉండాలని ఎంపీ వేమిరెడ్డి ఆకాంక్షించారు.

### ప్రజలను పట్టించుకోని

## కూటమి ప్రభుత్వం

**మాజీ మంత్రి కాకాణి**



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :**

యూరియా కొరత, పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నా.. కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. లేఔట్ల దగ్గర కూడా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముడుపులు తీసుకుంటునారన్నారు. దేవాలయ భూములు కూడా దోచుకున్నాడని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజలను ఎలా దోచుకోవాలో మాత్రమే ఆలోచిస్తోందని అన్నారు. రేషన్ పద్ధతిలో యూరియాను రైతులకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని

-మిగతా 2లో




### వీరత్వానికి ప్రతీక..

## వీర బాల దివస్

# సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిది

- 29 మందికి 22,42,308 రూపాయలు చెక్కులను అందించిన మంత్రి
- పేదల సంక్షేమానికి సీఎం చంద్రబాబు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారు
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం
- మంత్రి నారాయణ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** సీఎం సహాయనిధి పేదలకు ఒక వరం లాంటిదని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి నారాయణ పంపిణీ చేశారు. 29 మందికి 22,42,308 రూపాయల చెక్కులు అందచేశారు. సీఎంఆర్ఎఫ్ మంజూరుకు సహకరించిన మంత్రి నారాయణకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబు పదికాలాలపాటు ముఖ్యమంత్రిగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడారు. సీఎం సహాయనిధి పేదలపాలిట సంజీవనిలా మారిందన్నారు. పేదల ప్రాణరక్షణకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదల ప్రాణాలకు భరోసా కల్పిస్తోందన్నారు. దరఖాస్తు చేసుకొన్న వారందరికీ సీఎం సహాయనిధి మంజూరు చేస్తున్నారని తెలిపారు. సిటీ నియోజకవర్గంలో ఏడాదిలో 292 మందికి రూ.3,02,12,700 చెక్కులు అందజేశామని, పేదల సంక్షేమానికి సీఎం చంద్రబాబు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మాట మీద నిలబడే ప్రభుత్వం మాదని ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. కార్యక్రమంలో కమీషనర్ నందన్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ తహసీన్, రాష్ట్ర వేర్‌హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాస్, మాజీ చైర్పెర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి, నగర అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేటర్లు, డివిజన్ నేతలు పాల్గొన్నారు.

# వీరత్వానికి ప్రతీక.. వీర బాల దివస్



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 10వ సిక్కుల మత గురువైన గురు గోవింద సింగ్ కుమారులు బాబా జొరవర్ సింగ్, బాబా పతే సింగ్ అనే బాల వీరుల భరతమాత స్వేచ్ఛ కోసం సంస్కృతి సాంప్రదాయాల కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని జిల్లా అధ్యక్షులు వంశిధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి, వీర బాల దివస్ కార్యక్రమం జిల్లా కన్వీనర్ యాకసిరి ఫణిరాజు తెలిపారు. బుధవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇస్లాం మతోన్మాదుల చేతిలో వీర మరణం పొందారని, అలాంటి వీరుల ధైర్య సాహసాలని త్యాగనిరతని స్మరించుకుంటూ.. దేశవ్యాప్తంగా డిసెంబర్ 26న వీర బాల దివస్‌ను జరుపుకుంటున్నామన్నారు. నెల్లూర్లులో కూడా పెద్ద ఎత్తున విద్యార్థి, యువతకు జాతీయ భావాలు దేశభక్తితో పాటు వీర బాలల గురించి తెలియజేసే పనులలో భాగంగా పలు కార్యక్రమాలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దీనిని పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు, విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణాలనే తేడా లేకుండా అన్ని ప్రాంతాలలో వారి త్యాగాన్ని గురించి ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో వీరబాల దివస్ కన్వీనర్ జిల్లా కన్వీనర్ యాకసిరి ఫణిరాజు, కో కన్వీనర్ తిరకాల శివ, సోషల్ మీడియా కన్వీనర్ పొట్టి శివ, ముక్కు రాధాకృష్ణ గౌడ్, మండ్ల ఈశ్వరయ్య, కరణం సుభాషిని, సుజన, లాల్‌కాజా మస్తాన్, చిన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, నారాయణరెడ్డి, రావురి అశోక్, పైడిమని ఆదినారాయణ, పైడిమని సుజనా, వెంకటేశ్వర్లు, చచ్చుల ప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.

# హక్కులపై వినియోగదారులకు అవగాహన అవసరం

**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నేటి ఆధునిక, సాంకేతిక యుగంలో వినియోగదారులకు తమ హక్కుల గురించి అవగాహన ఎంతో ముఖ్యమని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పౌర సరఫరాలశాఖ ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం జాతీయ వినియోగదారుల దినోత్సవానికి 'డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ, సత్వర పరిష్కారం' అనే ఇతివృత్తాన్ని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రోజు రోజుకి పెరుగుతున్న డిజిటల్ కొనుగోళ్లలో వినియోగదారులు మోసపోకుండా ఉండటమే కాకుండా తమ హక్కుల గురించి గుర్తెరగాలన్నారు. అధిక ధరలు, నాణ్యత, కల్తీలు, వస్తు సేవల్లో లోపం మొదలైన అంశాలను వినియోగదారులందరూ ప్రశ్నిస్తేనే ఇలాంటివి తిరిగి జరగకుండే ఉండే అవకాశం ఉంటుందన్నారు. వినియోగదారులకు సేవాలోపం జరిగితే వినియోగదారుల ఫోరంలో కేసు వేయవచ్చుననే అవగాహన ముఖ్యమన్నారు. ఒక్క రూపాయి నుంచి ఎంత పెద్దమొత్తంలో కొనుగోలు చేసినా బిల్లులు తప్పనిసరిగా పొందాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నప్పటికీ, సమాజంలో సరైన అవగాహన తోనే మెరుగైన ఫలితాలు సాధించవచ్చునన్నారు. డిజిటల్ విధానంలో ఈ-జాగృతి పోర్టల్లో



వినియోగదారులు తమకు జరిగిన సేవాలోపాన్ని నమోదుచేసి న్యాయసహాయం సులభంగా పొందవచ్చున్నారు. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కుల గురించి నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జాయింట్ కలెక్టర్, అధికారులు జ్ఞాపికలు, నగదు బహుమతులు అందజేశారు. అనంతరం వినియోగదారుల చట్టంపై అవగాహన కల్పించే పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో డిఎస్ఒ లీలారాణి, జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యులు ప్రశాంతి, ఫుడ్ సేఫ్టీ అసిస్టెంట్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు, తునికలు కొలతలు శాఖ డిప్యూటీ కొంట్రోలర్ ఐజాక్, ఆర్టివో బషీర్, డిఎంఅండ్సెచ్వి సుజాత, ఎఎసివోలు సి.లక్ష్మీ నారాయణరెడ్డి, ఐ.పుల్లయ్య, డికె జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం రమణారెడ్డి, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలను పట్టించుకోని కూటమి ప్రభుత్వం



(మొదటి పేజీ తరువాయి)

ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బచ్చుల సురేష్‌కుమార్‌రెడ్డి (చిన్ని), వెంకటశేషయ్య, కోనం బ్రహ్మయ్య, పెద్దమల్లు రమణారెడ్డి, ముడి సుధాకర్ రెడ్డి, రావుల ఇంద్రసేన గౌడ్, యెత్తపు మోహన్ రెడ్డి, వెన్నపూస దయాకర్ రెడ్డి, బత్తల పెంచలరెడ్డి, గూడూరు రామయ్య, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ఇటీవల ఇందుకూరుపేట మండలంలోని ఆరో మైలు వద్ద వరుసగా ప్రమాదాలు చోటు చేసుకోవడంపై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తున్నట్లు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఏకొళ్లు పవన్ రెడ్డి తెలిపారు. కొన్ని టెక్నికల్ ఇబ్బందుల వల్ల ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం ఆలస్యం అయినట్లు ఆయన చెప్పారు. ఇప్పుడు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ తొలి దశలోనే సమస్యను గుర్తించారన్నారు. చాలా కష్టతరమైన రోడ్డును సాధించగలిగారని, త్వరలోనే టెండర్లు పిలిచి త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ మధ్య డైవర్షన్, లైటింగ్ కోసం సొంత నిధులతో ప్రొటెక్షన్ బారికేడ్లు ఏర్పాటు చేయించారని, అయితే ఇటీవల వర్షాలు, వరద వల్ల బారికేడ్లు దెబ్బతిన్నాయని వివరించారు. గత ప్రభుత్వంలో బ్రిడ్జికి పడిన రంధ్రం, డైవర్షన్ రోడ్‌కు ఎన్ని నెలలు పట్టిందో.. అప్పుడు పని చేసినవారే ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. అదృష్టవశాత్తు ఇక్కడ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, అవగాహన లేకుండా మాట్లాడుతున్న వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. బ్రిడ్జి పనులు ప్రారంభించే వరకు సరైన భద్రత ప్రమాణాలు పాటించాలని బుధవారం పరిశీలనకు వచ్చిన ఆర్అండ్‌బి, ఇరిగేషన్ అధికారులు, పోలీసు శాఖ వారిని కోరామని ఆయన చెప్పారు.

## క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలి

### ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ హిమాన్షు శుక్ల క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, సేవాతత్పరత, క్షమా గుణాన్ని బోధించిన ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు కూడా క్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నిజాయితీగా జీవించాలని, అందరం కలిసి మెలిసి ఐక్యత చాటుకుంటూ సమాజంలో స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు. జిల్లా ప్రజలందరిపై ఏసుక్రీస్తు ఆశీస్సులు మెండుగా ఉండి ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అలాగే జిల్లా ప్రజలకు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, క్షమాపణ, దయ, శాంతి, సహనం వంటి సద్గుణాలతో ప్రతి ఒక్కరు కూడా క్రీస్తు చూపిన సన్మార్గంలో పయనించాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు.

# అభివృద్ధి, సంక్షేమంతో సుపరిపాలన అందించిన వాజ్‌పాయ్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** భారతదేశంలో అభివృద్ధి, సంక్షేమాలతో దివంగత ప్రధాన మంత్రి, భారతరత్న అటల్‌బిహారీవాజ్‌పాయ్ దేశానికి సుపరిపాలన అందించి అందరి మదిలో చిరస్మరణీయుడుగా నిలిచారని బిజెపి నేతలు పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరులోని త్రికోటేశ్వరకళ్యాణమండపంలో నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలన(అటల్‌దివాస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. అటల్‌బిహారీవాజ్‌పేయ్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈకార్యక్రమాన్ని మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా కంది మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ.. భారతదేశాన్ని 21వశతాబ్ధంలోకి నడిపించిన దూరదృష్టిగల రాజనీతిజ్ఞుడు, ఫోఖ్రాన్2ప్రజెక్టు, కార్గిల్ యుద్దసమయంలో ధృఢనాయకత్వం, ప్రధానమంత్రి గ్రామీణసడక్‌యోన తదితర కార్యక్రమాలు ఆయన పాలనాదక్షతకు నిదర్శనాలన్నారు. ఆయన అందించిన సుపరిపాలనా వారసత్వాన్ని గౌరవించడానికి దేశపౌరులకు స్ఫూర్తినందించడానికి ఒక కార్యక్రమం రూపొందించబడిందని, సదస్సులు, సాంస్కృతిక, పాలన కేంద్రీకృతకార్యక్రమాలు ద్వారా అటల్‌జీ జీవితచరిత్ర, ఆయన సాధించిన విజయాలు, శాశ్వతంగా నిలిచిపోయే విలువలను తెలియజేయడానికి ఈ అభియాన్ కార్యక్రమం దోహదపడుతుందని మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. వాజ్‌పేయ్ ప్రధానమంత్రిగా అనేకానేక పథకాలను రూపొందించారని, ఎస్‌జిఎస్‌వై, పిఎంజిఎస్‌వై పథకాలను అమలుచేశారని, గ్రామీణ, జాతీయరహదారులను తీర్చిదిద్దించారని, విద్య, వైద్యం, ఆరోగ్యం, అభివృద్ధి, మౌళికవసతులు తదితర అన్నిరంగాల్లో వాజ్‌పేయ్ ప్రత్యేకశ్రద్ధతో పథకాలు రూపొందించి అమలు చేశారని మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు.బిజెపి సీనియర్ నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. అటల్‌జీ సౌమ్యత, సహజవ్యక్తిత్వం, సహృదయతతో కోట్లాదిభారతీయుల మనస్సుల్లో స్థానం సంపాదించుకున్న మహోన్నతవ్యక్తి వాజ్‌పేయ్ అంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ కొనియాడారని పేర్కొన్నారు. ఏబివాజ్‌పేయ్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా బిజెపి జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్‌నబీన్ లక్ష్యాలు సూచించారని ఆయన పేర్కొన్నారు. వాజ్‌పేయ్ రాజకీయప్రస్థానం, మౌళికవసతులకల్పన, విదేశాంగ విధానం, ఆయన చేసిన సంస్కరణలు, సుపరిపాలనకు ఆయన చేసిన కృషి వివరిస్తూ ఉత్సవంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారని సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీవ్యవస్థను బలోపేతం చేయడం, వాజ్‌పేయ్ వారసత్వ సంరక్షకుడిగా పార్టీ పాత్రను మరింతగా పటిష్టం చేయాలన్నారన్నారు. రాష్ట్ర, జిల్లా, రాష్ట్రమోర్చా స్థాయిలో బృందాలను ఏర్పాటుచేయాలని ఆయన నిర్ధేశించారన్నారు. కవిసమ్మేళనాలు, చిత్రకళా పోటీలు, క్విజ్‌పోటీలు, ముగ్గులపోటీలు, వక్తృత్వ పోటీలు తదితరాలను నిర్వహించాల్సి ఉందని సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బత్తల కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి కరటంపాటి సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిపల్లి సుధాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నున్నా సంతోష్‌కుమార్, మర్రిపాడు మండల బిజెపి అధ్యక్షుడు భోగాల మురళీరెడ్డి, ఏఎస్‌పేట మండల అధ్యక్షుడు వీరబ్రహ్మం, బిజెపి నాయకులు సుమంత్‌రెడ్డి, జగ్గారెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ పేటలో బస్టాండ్ నిర్మాణం కోసం వినతి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలో నూతన బస్టాండ్ నిర్మాణం కోసం మంగళగిరి లోని జనసేన పార్టీ కార్యాలయంలో జరుగుతున్న జనవాణి కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గం ఏఎస్పేట మండలంలోని జనసేన పార్టీ నేతలు వినతి పత్రాన్ని అందజేశారు. మండల కేంద్రమైన ఏఎస్ పేటలో బస్టాండ్ ,సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన 'జనవాణి' కార్యక్రమంలో జనసేన పార్టీ ఏఎస్ పేట మండల అధ్యక్షులు సయ్యద్ అక్బర్ బాషా వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. మండల కేంద్రమైనప్పటికీ ఏఎస్ పేటలో ఇప్పటికీ బస్టాండ్ లేకపోవడం వల్ల ప్రయాణికులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అర్జీలో వివరించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన సయ్యద్ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ దర్గాకు వచ్చే భక్తులకు కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం కూడా అర్జీలో ప్రస్తావించామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై స్పందించే జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఈ సమస్యకు తక్షణ పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు చిరంజీవి, దాడి భాను కిరణ్, యు.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పాడి పోషణ.. యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమం




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సౌజన్యంతో నెల్లూరు డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు ఆధ్వర్యంలో పొదలకూరు, రాపూరు, సైదాపురం, మనుబోలు, కలువాయి, చేజర్ల మండలాల ఛాంపియన్ ఫార్మర్స్‌కు సాంకేతిక పాడి పోషణ యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం పట్టణంలోని పశువైద్యశాల లో జరిగిన ఈ కార్యక్రమంలో నెల్లూరు డివిజన్ పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డా. నాగమణి, సహాయ సంచాలకులు ప్రాంతీయ పశు వైద్యశాల పొదలకూరు డా.అరుణ, కలువాయి పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా. ఎస్.గురుజయంతి, డా. కృష్ణ మోహన్, డా. షరీఫ్, డా.కృష్ణ ప్రసాద్, డా.రాజేష్, డా.శిరీష, పశుసంవర్ధక సహాయకులు, 6 మండలాల ఆదర్శ పాడిరైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులకు లింగనిర్ధారిత వీర్యం ద్వారా కృత్రిమ గర్భధారణ, పిండ మార్పిడి ద్వారా గర్భధారణ, చాఫ్ కట్టర్ ఉపయోగాలు, ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మినీ గోకులం, గడ్డి పెంపకం, పీఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా పాల పదార్థాలు తయారీ పరిశ్రమల ఏర్పాటు, పాడి పశువులు, జీవాలు, మేకలకు నట్టల నివారణ, టీకాల గురించి వివరించారు. మేలైన యాజమాన్య పద్ధతుల గురించి తెలిపారు.

## సీపీఎం ఆందోళన ఫలితం..

# రైతులకు యూరియా పంపిణీ



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** తోటపల్లి గూడూరు మండలం పంచాయతీ పరిధిలోని కామాక్షి నగర్ వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రం నుంచి బుధవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. మండలంలో ఇటీవల యూరియా కొరతపై సీపీయం పార్టీ ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో వ్యవసాయ అధికారులు స్పందించి రైతుల అవసరాలను గుర్తించి యూరియాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారిణి శిరీష రాణి పర్యవేక్షణలో సచివాలయ వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీయం నాయకులు లక్ష్మయ్య, రాజా, రామసుబ్బయ్య మాట్లాడుతూ.. రైతుల సమస్యలపై పోరాటం చేస్తేనే అధికారుల్లో స్పందన వస్తుందన్నారు. సాగుదారులకు అవసరమైన ఎరువులు సమయానికి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. యూరియా పంపిణీతో రైతులు కొంతమేరకు ఊరట పొందినట్లు తెలిపారు.

# గ్రంథాలయానికి కుర్చీలు బహుకరణ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని గ్రంథాలయానికి జమ్మవరం గ్రామానికి చెందిన నారే పరంధామయ్య కుర్చీలను బహుకరించారు ఏఎస్ పేట శాఖా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతూ 2025 డిఎస్సీ నందు తెలుగు పండిట్ గా ఉద్యోగం సాధించి ప్రస్తుతం సీతారామపురం మండలంలోని ఏపీ మోడల్ హైస్కూల్ నందు విధులను నిర్వహిస్తున్నారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాన్ని సాధించుటలో ఏఎస్ పేట శాఖా గ్రంథాలయంలోని మెటీరియల్ తనకు ఎంతో ఉపయోగపడిందని విద్యార్థి దశ నుండి గ్రంథాలయానికి వెళ్ళడం అలవాటు చేసుకున్నానని, తెలుపుతూ తన ఉన్నతికి తోడ్పడిన గ్రంథాలయానికి గుర్తుగా ఐదు ఫైబర్ కుర్చీలను బహుకరించినట్లు తెలిపారు ఈ మేరకు కుర్చీలను అందజేసిన పరంధామయ్య ను లైబ్రేరియన్ ఓంకారం శ్రీనివాసరాజు , గ్రంథాలయ పాఠకులు వారికి అభినందనలు తెలియజేశారు.

# టీడీపీ నాయకుడికి ఎమ్మెల్యే సోమిరెడ్డి నివాళి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మరుపూరు గ్రామానికి చెందిన టీడీపీ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షుడు బత్తల శేషురెడ్డి ఉత్తరక్రియలకు హాజరై ఆయన చిత్రపటానికి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఘన నివాళి అర్పించారు. పొదలకూరురోడ్డు లోని తెలుగుగంగ కాలనీ విజయలక్ష్మి నగర్‌లో బుధవారం జరిగిన ఈకార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి ,ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కలిచేటి ప్రభాకర్ రెడ్డి, బత్తల హరేంద్ర రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, వంశీకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంగనాథుని వైకుంఠ ఏకాదశి సమన్వయ సమావేశం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని చారిత్రక శ్రీ తల్పగిరి రంగనాధ స్వామి దేవస్థానంలో డిసెంబర్ 30న జరగనున్న ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకల ఏర్పాట్లపై రాష్ట్ర మునిసిపల్ శాఖామాత్యులు పొంగూరు నారాయణ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.నెల్లూరు రంగనాయకులపేటలో వెలసిన శ్రీ రంగనాధ స్వామి వారి అధ్యాయనోత్సవాలు డిసెంబర్ 20 నుండి జనవరి 9వరకు వైభవంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో, డిసెంబర్ 30న జరిగే ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో నెల్లూరు నగర మేయర్ పోలుబోయిన రూపుకుమార్ యాదవ్, ఆర్‌డివో అనుషా, మునిసిపల్ కమీషనర్, శ్రీ వైఓ నందన్, జిల్లా దేవాదాయ శాఖ అధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ జే.శ్రీనివాసరావు ఈఓ ఆళ్ళ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. డిసెంబర్ 30 తెల్లవారుజామున 4:00 గంటలకు ఉత్తర ద్వార దర్శనం ప్రారంభమవుతుంది. 4:30 నుండి భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. భక్తుల కోసం పాలు, టీ, మంచి నీరు, ఉచిత ప్రసాదం పంపిణీ చేస్తారు. సహాయం కోసం 200 మంది వాలంటీర్లను నియమించాలని తెలిపారు. పోలీసు శాఖ వారు డిసెంబర్ 29 ఉదయం నుండి ట్రాఫిక్ నియంత్రణ చేపట్టి, భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడానికి మహిళా పోలీసులను, అనుభవజ్ఞులైన అధికారులను నియమించి బందోబస్తు నిర్వహించాలి అని తెలిపారు.నగరపాలక సంస్థ వారు దేవస్థాన పరిసరాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి. బ్లీచింగ్ చల్లించడం, పెన్నా బ్యారేజీ వరకు ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయడం వంటి పనులు పూర్తి చేయాలి అని తెలిపారు.విద్యుత్ శాఖ వారు వేడుకలు ముగిసే వరకు విద్యుత్ అంతరాయం కలగకుండా ప్రత్యేక సిబ్బందిని అందుబాటులో ఉంచాలి. ఆరోగ్య, అగ్నిమాపక శాఖ వారు భక్తుల కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి. స్నాన ఘాట్ వద్ద ఇద్దరు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలి అని తెలిపారు. డిసెంబర్ 26 నుండి 30 వరకు www.aptemples.org వెబ్ సైట్ లేదా ఖజ్ఞ్‌వఎజ్ఞూశ్రీవం మొబైల్ యాప్ ద్వారా స్లాట్లు బుక్ చేసుకోవచ్చు.ఆఫ్‌లైన్ కౌంటర్లలో డిసెంబర్ 28 నుండి దేవస్థాన టిక్కెట్టు కౌంటర్ల వద్ద నేరుగా పొందవచ్చు అని తెలిపారు.

# వేదగిరిపై 30న ముక్కోటి వైకుంఠ ఏకాదశి



- కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం
- భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు
- చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ శంకరరెడ్డి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచనలు, ప్రాంతీయ సంయుక్త కమీషనరు, దేవదాయ శాఖ, మల్టీజోన్-2, తిరుపతి వారి ఆదేశాలు మేరకు వేదగిరి లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానంలో తేదీ 30-12-2025 మంగళవారం నాడు జరిగే ముక్కోటి వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం పండుగను పునస్కరించుకుని కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి, చైర్మన్ ఇందుపూరు అచ్యుత శంకరరెడ్డి ఆధ్వర్యములో నెల్లూరు రూరల్ మండల తాసిల్దార్ కృష్ణప్రసాద్ బుధవారం ఉదయం కో-ఆర్డినేషన్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భస్త్రగా ముక్కోటి, 2026 సంవత్సరం జనవరి 1వ తేదీన దేవస్థానంకు వచ్చు భక్తులకు ఎలాంటి అసౌకర్యం జరుగకుండా దర్శనం జరిగేందుకు వివిధ ఇతర శాఖల సహకారం, సమన్వయంతో జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయ శాఖ అధికారి కోవూరు జనార్ధన రెడ్డి, దేవస్థానం పాలక మండలి సభ్యులు ముత్తంశెట్టి శీనయ్య, చెరుకూరు సింహాద్రి, పురిణి సరస్వతి, బెళ్ళుమ్ శ్రీనివాసులు రెడ్డి, తోడేటి కామాక్షమ్మ, మడపాకుల జయమ్మ, కొత్తకోట కవిత, డబ్బుగుంట కృష్ణయ్య, సండి మురళి యాదవ్, కందుకూరు శ్రావణి, అర్చక స్వాములు మాధవగిరి రాఘవాచార్యులు, మాధవగిరి కృష్ణమాచార్యులు, రూరల్ ఎస్ఐ సుధీర్, విద్యుత్ శాఖ ఏఈ కె.కుమార్, సౌత్ మోపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హర్షత్ హుస్సేన్, రవాణా శాఖ డిపో మేనేజర్ షేక్ కరీమున్నీసా, దేవరపాలెం పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధునాతన సాంకేతికతో స్వామిత సర్వే



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** అధునాతన సాంకేతికతో స్వామిత సర్వే జరుగుతుందని ఎంపీడీవో కే శ్రీనివాసరెడ్డి తెలిపారు బుధవారం వింజమూరులోని నడిమూరు నందు జరుగుతున్న స్వామిత సర్వే కార్యక్రమాన్ని ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో కే.రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వామితా కార్యక్రమం ద్వారా భూ యజమానులకు యాజమాన్య హక్కులు కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం మండలంలోని 12 పంచాయతీలలో 15 గ్రామాలు ఉండగా మొదటి ఫేసులో రెండు గ్రామాలు రెండవ ఫేసులో రెండు గ్రామాలు పూర్తి చేశామని తెలిపారు. మిగిలిన గ్రామాలను త్వరలో పూర్తిచేసి భూ యజమానులకు యాజ మాన్య హక్కు పత్రాలను అందజేస్తామని తెలి పారు. ఈ సర్వే ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనల మేరకు పారదర్శకంగా జరపాలని ఉద్దేశంతో యజమానుల సమక్షంలోనే సర్వే సిబ్బంది కొలతలు తీయడం అధునాతనమైన రోటర్ సహాయంతో మ్యాపింగ్ చేయడం జరుగుతుందన్నారు వారి సమక్షంలోనే ఆ స్థలాలకు భూములకు సంబంధించిన కొలతల వివరాలు మ్యాపు ద్వారా అందజేయపడుతుందన్నారు. ఈ సర్వేలో పంచా యతీ కార్యదర్శి సర్వేరు సచివాలయ సిబ్బంది తదితరులు ఉంటారని తెలిపారు దీనిలో ఎలాంటి సందేహాలు ఉన్న తరువాత పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేస్తే కార్యక్రమంలో అభ్యంతరాలను తెలుపొచ్చున్నారు. ఈ కార్యక్రమంపై ఎలాంటి అపోహలు ఉండకూడదని పింఛను తీసివేయడంకో ఇంటి పనులు పెంచడానికి ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు ప్రజల్లో ఉన్న అపోహలు అవాస్త వాలను ఎలాంటి సందే హం కూడదన్నారు కేవలం భూ యజమానులకు శాశ్వతమైన హక్కు కల్పిస్తూ భవిష్యత్తులో ఎలాంటి సమస్యలకు తావు లేకుండా చేసేందుకు అంతేకాకుండా ఈ పత్రాల ద్వారా రుణాలు పొందే అవకాశం కూడా ఇచ్చేందుకే కార్యక్రమాన్ని చేపట్టారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** క్రిస్టమస్ పండుగ సందర్భంగా ముందుగా మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఎంపీడీఓ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో తోటి ఉద్యోగుల సమక్షంలో ప్రీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏసుప్రభు కీర్తనలు ఆలపించి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొని, ప్రభువు యొక్క గొప్పతనాన్ని వివరించి ప్రార్ధనలు చేసారు. అనంతరం ఎంపీడీఓ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మేరిమాత ముద్దు బిడ్డా విశ్వ మానవాళికి ప్రేమ, కరుణ,దయ,సేవా గుణాలను పంచిపెట్టి లోక కల్యాణం కోసం భూమి మీదకి వచ్చిన ఏసుక్రీస్తు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా ముందుగా ప్రీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఓ రామారావు, టీడీపీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, జనసేన అధ్యక్షులు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు గురజాల గోపి, టిడిపి సీనియర్ నాయకులు హజరత్, ఇతర శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పంచాయితీలో ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగింపు



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని నరుకూరు గ్రామ పంచాయతీలో బుధవారం పంచాయతీ కార్యదర్శి ప్రవల్లిక పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు గ్రామంలో పేరు కొనిపోయిన చెత్తాచెదారం ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను జెసిబి సహాయంతో ట్రాక్టర్ ద్వారా తరలించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ రూరల్ మండలం గుడపల్లిపాడుకు చెందిన వ్యాపారస్తులు ఇతరులు అక్కడి వ్యర్థ పదార్థాలు ప్లాస్టిక్ బ్రాందీ సీసాలు తెచ్చి తమ పంచాయతీ పరిధిలో వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. వారి చర్యలను అడ్డుకునే క్రమంలో ఈ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి సంబంధిత వ్యాపారులపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శి ప్రవళిక తోపాటు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొణతంరఘు బాబు సూరిబాబు ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

## చర్చిలకు స్వీట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మండలంలోని అన్ని చర్చిలకు స్వీట్ బాక్సును పంపిణీ చేశారు. మండలంలో 35 చర్చిలకు 2000 మంది క్రైస్తవ సోదరులకు స్వీట్ బాక్సును పంపిణీ చేశారు ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఎంతో స్వచ్ఛమైన మనసుతో గత మూడు సంవత్సరాల నుండి క్రిస్టమస్ పర్వదినాన క్రైస్తవ సోదరులు ఆనందోత్సాహాలతో వేడుకలను జరుపుకోవాలని వారికి స్వీట్ బాక్సో అందిస్తూ వారి పట్ల ఉన్న ప్రేమాభిమానాలను చాటుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గురజాల గోపి మండల ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాసులు నాయుడు జి హజరత్ చర్చి పాస్టర్లు తదితరులు ఉన్నారు.

# రైతుల ఉత్పత్తిదారుల సంఘాలకు శిక్షణా కార్యక్రమం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో, ఆత్మ నిధులతో రైతుల ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్‌పిఓ)లు ముఖ్య నిర్వాహకులు (సిఈఓ)లు, డైరెక్టర్లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని డా. ఎస్.లోకేష్ బాబు, శాస్త్రవేత్త (విస్తరణ విభాగం), సమన్వయం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా జిల్లా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ శారద, డిప్యూటీ డైరెక్టర్ మురళి హాజరై పాల్గొన్న సభ్యులకు విలువైన సూచనలు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతుల ఉత్పత్తిదారుల సంఘాలు రైతుల ఆర్థిక బలోపేతానికి కీలక వేదికలని, సమిష్టిగా వ్యాపారం, మార్కెటింగ్, విలువ ఆధారం (వేల్యూ అడిషనల్) వంటి అంశాల ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుకోవచ్చని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, పారదర్శక నిర్వహణ, సమిష్టి నిర్ణయాలు అనుసరించడం ద్వారా ఎఫ్‌పిఓలు మరింత విజయవంతం కావచ్చని వారు వివరించారు. అలాగే కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ లలిత శివజ్యోతి కృషి విజ్ఞాన కేంద్ర రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అందిస్తున్న సహాయ సహకారాలను గురించి క్లుప్తంగా వివరించారు. ఈ శిక్షణలో భాగంగా డాక్టర్ ఎస్ లోకేష్ బాబు ఎఫ్‌పిఓల నిర్వహణ పద్ధతులు, మార్కెటింగ్ వ్యూహాలు, వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్, విలువ ఆధారం, ప్రభుత్వ పథకాల వినియోగం, ఆర్థిక వనరుల సమీకరణ, క్రెడిట్ సౌకర్యాలు, నాయకత్వ నైపుణ్యాలు వంటి అంశాలపై నిపుణులు విస్తృతమైన చర్చలు జరిపారు. శిక్షణను మరింత ఆసక్తికరంగా మార్చడానికి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు, గ్రూప్ డిస్కషన్‌లు, కేస్ స్టడీస్, ఇంటరాక్టివ్ సెషన్‌లు, ప్రాక్టికల్ ఎక్సర్సైజ్‌లు ఉపయోగించారు. ముఖ్యంగా ఖర్చు-లాభాల విశ్లేషణ (కాస్ట్-బెనిఫిట్-ఎనాలిసిస్) మార్కెటింగ్ ప్లాన్ తయారీ వంటి విషయాలలో శిక్షణార్థులను ప్రాయోగిక పద్ధతిలో నడిపించారు. ఈ శిక్షణ ద్వారా ఎఫ్‌పిఓల డైరెక్టర్లు, సీఈఓలు తమ సంఘాలను సమర్ధవంతంగా నడిపించుకోవడానికి కావలసిన జ్ఞానం, నైపుణ్యాలను పొందారు. సమిష్టి నిర్ణయాలు తీసుకోవడం, వ్యాపార విస్తరణలో ముందడుగు వేయడం, ఆధునిక టెక్నాలజీల వినియోగం వంటి అంశాలపై వారికి స్పష్టమైన అవగాహన ఏర్పడిందని తెలియజేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన డా. ఎస్.లోకేష్ బాబు, ఆత్మ నిధుల సహకారం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా రైతుల ప్రయోజనార్థం ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, విజయ్ కుమార్ నాయక్, సుజాత, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# బంగ్లా ప్రధాని దిష్టిబొమ్మ దహనం




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** హిందువులు జీవించే హక్కును కోల్పోతున్నారు. భారత ప్రధాని మోడీజీ అంతర్జాతీయ సమాజంపై ఒత్తిడి తేవాలని బిజెపి నేతలు డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు మూలపేట అలంకార్ సెంటర్లో జరిగిన ధర్నాలో బిజెపి నేతలు మిడతల రమేష్ బైరి శ్రీనివాసులు కందికట్ల రాజేశ్వరిలు ప్రసంగించారు. బంగ్లాదేశ్‌లో రానున్న ఎన్నికలలో లాభపడేందుకే భారత్‌పై విద్వేషం రగిలేలా మైనార్టీలోనే హిందువులపై దాడులు జరిగేలా ప్రధాని యూనస్ చేస్తున్నారు. నిరవధిక దాడులతో బంగ్లాలో హిందువులు జీవించే హక్కును కోల్పోతున్నారు. బంగ్లా ప్రధాని యునస్ త్వరలో జరిగే ఎన్నికలలో గెలిచేందుకే హిందువులను హతమార్చూ భారత వ్యతిరేక వైఖరిని రెచ్చగొట్టి లాభ పడాలని ఉన్నారు. బంగ్లా ప్రధాని వైఖరికి నిరసనగా దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రధాని మోడీ జోక్యం చేసుకునే సమయం ఆసన్నమైంది. బంగ్లాలో జిహాది సంస్థలు మొదట హిందూ దేవాలయాల కొలగొట్టారు. భూములు ఆస్తులు ఆక్రమించుకున్నారు. మహిళలపై అధేయచ్చుగా అక్రుత్యాలు జరుగుతున్నాయి. మూక దాడిలో హిందూ యువకుడిని నగ్నంగా కొట్టి ఉరితీసి చంపారు. మరో అరాచక మూక చనిపోయిన శవాన్ని తగలబెట్టి ఆనందించారు. బంగ్లాలో హిందువులు నిరాశ్రయులు అవుతున్నారు. హిందువుల జీవన హక్కు ప్రమాదంలో పడిందని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ సంస్థలు అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆందోళన చెందాయి. ప్రధాని మోడీ అంతర్జాతీయ సమాజంపై ఒత్తిడి తెచ్చి బంగ్లా రాడికల్ ఇస్లామిక్ సంస్థలను అణిచివేయాలని బిజెపి నేతలు ధర్నాలో విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పద్మావతి మనోస్రావ్య. గంగుల జనార్ధన్. టి శ్రీనివాసులు. కే.శివకుమార్. సరస్వతి. నాగలక్ష్మి, సుజనా. విజయశ్రీ. చిట్టి బాబు. మురగ నరేష్. భాస్కర్. ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ వేణుగోపాల స్వామి వారి పవిత్రోత్సవం

## భక్తులకు అన్నదానం, తీర్థ ప్రసాదాలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ దేవదాయ ధర్మదాయ శాఖ పరిధిలోని కృష్ణపట్నం గ్రామంలో ఉన్న రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో గురువారం నాటికి వేణుగోపాల స్వామి వారి పవిత్రోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ముగిసినవి. మూడు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సర్వ గాయత్రి హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభమై మధ్యాహ్నం వరకు జరిగినాయి. ఈ పవిత్రోత్సవ కార్యక్రమాల్లో విష్వక్సేన పూజ, పుణ్యహవాచనం, అగ్ని, కుంభారాధన, నివేదన, తత్త హోమం, మహా పూర్ణాహుతి, యాత్రాదానం, కుంభా వాహన, నివేదన, అక్షతారోహణ పూజలు వేదమంత్రాలతో వేద బ్రాహ్మణులు జరిపినారు . ఆలయ పాలక మండలి చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి.గిరి కృష్ణతో పాటు పాలకమండలిసభ్యులు, భక్తులు హాజరయ్యారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో ఉత్సవ మూర్తులను ప్రత్యేక పుష్పాలంకరణతో అలంకరించి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయించారు. తదుపరి గుడిలో చేర్చారు . పూజలు అనంతరం ఆలయ పాలకమండలి సభ్యులకు వేద బ్రాహ్మణులు ఆశీస్సులు అందించారు. భక్తులకుతీర్థప్రసాదాలు తోపాటు అన్నప్రసాద వినియోగం జరిగింది. అనంతరం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి గిరి కృష్ణ మాట్లాడారు. నూతన ఆలయం నిర్మాణం జరిగిన తర్వాత బాలాలయ విగ్రహాలను సముద్ర గర్భంలో నిమజ్జనం చేసామన్నారు. గ్రామానికి మంచి జరగాలని ఆకాంక్షిస్తూ సంప్రదాయ ప్రకారం ఈ కార్యక్రమం ప్రారంభించి పూర్తి చేశామన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో పవిత్రోత్సవ కార్యక్రమాన్ని జరిపామన్నారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు కొమారి దామోదరం, మస్తానయ్య, మల్లికార్జున, సుబ్రహ్మణ్యం, నాగయ్య శారద, సుజాతమ్మ, జ్యోతి, రాజేశ్వరి, ఎక్స్ అపిషియో సభ్యులు నగేష్, భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాలవలను పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక రామిరెడ్డి కాలువ, గచ్చు కాలువ, ఉడుముల వాగు, ఉయ్యాల కాలువ, తదితర ప్రధాన కాలువలను మురుగునీటి ప్రవాహాన్ని పరిశీలించారు. మురుగునీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా క్రమం తప్పకుండా పూడిక తీత పనులను చేపట్టి వ్యర్ధాలను రోడ్లపై ఉంచకుండా ఎప్పటికప్పుడు ఎత్తివేయాలని ఆదేశించారు. అనంతరం ఫతేఖాన్ పేట ప్రాంతంలోని మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌ను కమిషనర్ సందర్శించారు. పాఠశాలలో తాగునీటి వసతి, మరుగుదొడ్లు, పచ్చదనం, విద్యా బోధన తదితర వసతులను పరిశీలించి అధికారులకు వివిధ సూచనలు జారీ చేశారు. విద్యా విధానంపై అవగాహన స్థాయిని తెలుసుకునేందుకు చిన్నారులతో కమిషనర్ ప్రత్యక్షంగా మాట్లాడి వివిధ విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగం, ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాగార్జున స్కూల్‌లో సెమీ క్రిస్మస్ సందడి




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నాగార్జున ఇంగ్లీషు మీడియం స్కూల్లో విద్యార్థులు బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ జీఎన్.రెడ్డి,చీఫ్ అడ్వైజర్ ఎ.సుబ్బారావు, డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ తాత (శాంటా క్లాజ్) వేషధారణలో కొందరు విద్యార్థులు చాక్లెట్లు పంచారు. చిన్నారుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లోకంలోని ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలన్నదే ప్రభువు అభిమతమన్నారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి శాంతి, ప్రేమతత్వాన్ని అలవర్చుకొని నడుచుకోవాలని సూచించారు. ప్రేమ, శాంతి, ఐక్యతే క్రిస్మస్ సందేశమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీ దుర్గా, అకడమిక్ డీన్ కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ పాపయ్య, ఏవో జీ.వి.ఆర్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మూలపేటలో బిజెపి జెండా ఆవిష్కరణ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** మాజీ ప్రధాని వాజ్పేయి శతజయంతి సందర్భంగా మండల కమిటీ బిజెపి జెండా నావిస్కరించారు. స్థానిక నాయకులు టి.లక్ష్మి, టి.శ్రీనివాసులు దంపతుల ఆధ్వర్యంలో పతాకావిష్కరణ జరిగింది. బిజెపి నేతలు రాజేశ్వరమ్మ. పద్మావతి. మనోశ్రావ్య. నాగలక్ష్మి. ఏవి సుబ్బయ్య.సరస్వతి. సృజన. విజయశ్రీ. గంగుల జనార్ధన్. నరేష్. మిడతల రమేష్. శ్రీకృష్ణ. శివకుమార్. ముజీబ్.ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి కలల కన్నా ఆశయాలన్నింటినీ ప్రధాని మోడీ సర్కార్ అమలు చేస్తుందని రాజేశ్వరమ్మ పేర్కొన్నారు. వాజ్పేయి జీవితం నేటి రాజకీయాలలో ఉన్న రాజకీయ నేతలు అందరికీ ఆదర్శంగా ఉండాలని యువ నాయకుడు నరేష్ పేర్కొన్నారు.

# వినియోగదారుల సేవా సంఘంకు రాష్ట్రస్థాయి అవార్డు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** వినియోగదారుల ప్రయోజనాలను కాపాడంలో విశేషకృషి చేసి, వారి హక్కులను కాపాడి, వినియోగదారుల ఫిర్యాదులపై మెరుగైన సేవలు అందించినందుకుగాను పొదలకూరు పట్టణానికి చెందిన కోవూరు వెంక టేశ్వర్లకు రాష్ట్రస్థాయి వినియోగదారుల సేవా సంఘం అవార్డు లభించింది. బుధవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, స్టేట్ సివిల్ సప్లై కమీషనర్ సౌరబ్ గౌర్, ఏపీ స్టేట్ సివిల్ సప్లై డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ ఎస్ ఢిల్లీ రావు చేతుల మీదుగా వెంకటేశ్వర్లు ఈ అవార్డు అందుకున్నారు. వినియోగదారుల సేవా సంఘం జిల్లా కార్యదర్శిగా ప్రస్తుతం సేవలందిస్తున్న కోవూరు వెంకటేశ్వర్లు రెండు దశాబ్దాలుగా సమాజ సేవలో తరిస్తున్నారు. సమైక్యాంధ్ర ఉద్యమాన్ని నిరంతరాయంగా పొదలకూరులో 65 రోజులు పాటు పంచాయతీ బస్టాండ్ ఆవరణంలో ముందుండి నిర్వహించారు. అలాగే అంబేద్కర్, బీసీ భవనాల సాధనలో ఆయన కృషి ఎనలేనిది. అలాగే తూనికలు, కొలతలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ అందరు మనలను అనుకున్నారు. అలాగే చెన్నకేశవ స్వామి ఆలయ భూమి అన్యాక్రాంతం కాకుండా నిలిపడం తన వంతు సహకారం అందించారు. సేవా కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుండే కోవూరు వెంకటేశ్వర్లకు స్టేట్ వినియోగదారుల సేవా సంఘం అవార్డు లభించడంపై మిత్రులు, శ్రేయోభిలాషులు, పట్టణ ప్రజలు ఆయన అభినందించారు.

# శిక్షణ పొందిన ఐదు మందికి ఉద్యోగ అవకాశాలు

## ఏకేపిఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదా నీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ పొందిన ఐదు మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖ కంపెనీలో ఉద్యోగాలు రావడం ప్రశంసనీయమని ఏకేపీఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ అన్నారు. బుధవారం ... స్తూ నిర్వహించిన కార్యక్రమంలో వీరికి ఆత్మీయ సన్మానాన్ని నిర్వహించారు. శ్రీకళ, ఐ సంధ్య, జీవన్ ప్రదీప్, తరుణ్, టి చంద్ర సేన లను అభినందించారు. డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ శిక్షణ పూర్తి చేసుకుని పేరు గడిచిన ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు. వచ్చే ఐదు ఏళ్ల కాలంలో 5000 మందికి యువతీ యువకులకు శిక్షణ కల్పించి ఉద్యోగాలు వచ్చే విధంగా చూస్తామని సీఈఓ అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సతీమణి చాందిని పటేల్, పోర్ట్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులు ప్రణాళిక భాద్ధంగా చదవాలి

## సొంత నిధులతో విద్యార్థులకు ఉపాధ్యాయులకు అవార్డులు రివార్డులు అందజేస్తా : ఎంఈఓ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పదివిద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదవాలని, మంచి మార్కులు వచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు బహుమతులు తన సొంత నిధులతో ఇస్తానన్ని మండల విద్యాధికారి తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం బిజింపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉదయం 7:30కు పాఠశాలకు చేరుకొని 8 గంటల నుండి 8.45 వరకు పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల ప్రణాళికలో భాగంగా జరిగే స్టడీ అవర్స్ ను పరిశీలించారు. రైసింగ్ స్టార్స్ గా ఉండే విద్యార్థులు షైనింగ్ స్టార్ స్థాయికి చేరుకోవడానికి రైసింగ్ స్టార్స్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారు ఏ సబ్జెక్టులో అయితే తక్కువ స్థాయిలో ఉన్నారు వారికి ప్రత్యేక రెమిడీయల్ టీచింగ్ ఇవ్వాలని ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధింపచేసిన ఉపాధ్యాయులకు, అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తన సొంత నిధులతో అవార్డులు రివార్డులు ఇస్తానని ప్రధానోపాధ్యాయులు జె మాధవరావు కి తెలియజేశారు. పదవ తరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన రీడింగ్ చైర్స్, పాడ్స్ ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయులు జె మాధవరావు నిప్రత్యేకంగా అభినందించారు.

## బీద రవిచంద్రకి శుభాకాంక్షలు : కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బీద రవిచంద్రని తెలుగుదేశం పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర ఇంటికి వెళ్లిన కేతంరెడ్డి వినోద్ రెడ్డి బీద రవిచంద్ర కి టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని బహుకరించారు. టిడిపి పార్లమెంట్ అధ్యక్షులుగా ఎన్నికవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంటు పరిధిలో పార్టీ బలోపేతానికి విశేష సేవలు అందించాలని వినోద్ రెడ్డి ఆకాంక్షించారు.

## రోడ్డు ప్రమాదంలో.. పొగాకు రైతు దుర్మరణం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు టు ముంబై జాతీయ రహదారిపై మర్రిపాడు మండలం అచ్చమాంబ గుడి సమీపంలో బుధవారం సాయంకాలం జరిగిన రోడ్డు ప్రమాదంలో పొగాకు రైతు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మర్రిపాడు మండలంలోని పొంగూరు గ్రామానికి చెందిన సద్ద సుబ్బరాయుడు (58) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మండల పరిధిలోని ఇర్లపాడులో పొగనారును కొనుగోలు చేసేందుకు వెళ్లి తిరిగి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వస్తుండగా జాతీయ రహదారిపై ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీ కొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా ప్రమాదంలో దుర్మరణం చెందిన సుబ్బరాయుడు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విజయవంతంగా ట్రాకియల్-వై ఎయిర్‌వే స్టెంటింగ్



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఛాతీలో 8 సెం.మీ. పెద్ద ట్యూమర్ (థైమోమా) కారణంగా శ్వాసనాళం 80శాతం మూసుకుపోయి కనీసం పడుకోలేక, తీవ్ర శ్వాసకోశ ఇబ్బందులతో ప్రాణాపాయ స్థితిలో నెల్లూరు మెడికవర్ హాస్పిటల్‌లో చేరిన 55ఏళ్ల రోగికి ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ కౌశిక్ రెడ్డి బృందం ఆధునిక బ్రాంకోస్కోపీ ద్వారా శ్వాసనాళంలో ట్రాకియల్-వై మెటాలిక్ స్టెంట్ను విజయవంతంగా అమర్చారు. ఆధునిక బ్రాంకోస్కోపిక్ పద్ధతిలో శ్వాసనాళం, రెండు ప్రధాన బ్రాంకస్‌లను కలుపుతూ 'వై' ఆకారపు స్టెంట్‌ను అమర్చారు. దీనివల్ల మూసుకుపోయిన శ్వాస మార్గం తిరిగి తెరుచుకుని, గాలి ప్రవాహం పునరుద్ధరించబడింది. ఫలితంగా శ్వాస మార్గం పునరుద్ధరించబడింది. ప్రస్తుతం రోగి కోలుకుని స్థిరంగా ఉన్నారని, తదుపరి క్యాన్సర్ చికిత్సలకు సిద్ధంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. జిల్లాలో ఈ తరహా 'వై' ఆకారపు ఎయిర్‌వే స్టెంటింగ్ నిర్వహించడం ఇదే తొలిసారి. దీనివల్ల ఇలాంటి క్లిష్టమైన చికిత్సల కోసం రోగులు ఇకపై మెట్రో నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదు అని డాక్టర్ కాటంరెడ్డి కౌశిక్ రెడ్డి, డాక్టర్ రంగరామన్, డాక్టర్ గౌతమ్ తెలిపారు.

## జీసస్ ఆశీసులతో ప్రజలు సంతోషంగా జీవించాలి : మేకపాటి రాజగోపాల్ రెడ్డి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కరుణ, ప్రేమ, సహనం, దయాగుణం ప్రజలకు ఏసుక్రీస్తు తన జీవితం ద్వారా అందించిన మహోన్నత విలువలని ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం క్రిస్మస్ సందర్భంగా జిల్లా ప్రజలకు, క్రిస్టియన్ సోదరులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. బాధల్ని ఓర్చుకుని తనను నమ్మిన ప్రజల కష్టనష్టాల్లో భాగం పంచుకుని ప్రాణత్యాగం చేసిన ఏసుక్రీస్తు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. కష్టంలోనే విజ్ఞానం వికసిస్తుందన్న సందేశాన్ని ఇచ్చి అందరినీ సన్మార్గం వైపు నడిపించారని చెప్పారు. సాటి మనిషికి చేతనైనంత సాయం, పొరుగువారిపై ప్రేమ, ప్రతికార్యంలోనూ త్యాగం ఆయన చూపిన బాట అని, ప్రతి ఒక్కరూ క్రీస్తు మార్గంలో పయనించి సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. క్రీస్తు బోధనలు ఎప్పటికీ ఆచరణీయమని, ఆయన కృప, కరుణ అందరిపై ఉండాలనిఆయన ఆకాంక్షించారు.

## వీఎస్‌యూలో బ్లాగింగ్ ఎస్ఈఓ శిక్షణ




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో, సహకారంతో నిర్వహిస్తున్న సర్టిఫికెట్ కోర్సులో భాగంగా 'బ్లాగింగ్, ఎస్ఈఓ 'పై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. రిసోర్స్ పర్సన్‌గా టి.పాల్ ఆర్మ్‌స్ట్రాంగ్ పాల్గొని, కీవర్డ్స్, మెటా డిస్క్రిప్షన్స్, బ్లాగ్ రచనా విధానాలపై అవగాహన కల్పించారు. ప్రాయోగికంగా బ్లాగ్ పోస్టుల రచన, అనలిటిక్స్ రివ్యూపై శిక్షణ ఇచ్చారు.

# క్షయ వ్యాధిపై ముందస్తు జాగ్రత్త అవసరం



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో ఉన్నటువంటి రైతు బజార్ రోడ్డు అర్బన్ ఆరోగ్య కేంద్రాన్ని, రామాలయం స్ట్రీట్ అర్బన్ ఆరోగ్య కేంద్రాన్ని, ఆకుతోట అర్బన్ ఆరోగ్య కేంద్రాన్ని నెల్లూరు జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదర్ వల్లి బుధవారం పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా నెల్లూరు జిల్లా లెప్రసి ఎయిడ్స్, టీబీ అధికారి మాట్లాడుతూ.. ఎవరికైతే రెండు వారాలకి ఎడతెరపి లేని దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, ఆకస్మికంగా బరువు తగ్గడం, తగ్గినప్పుడు కళ్ళలో రక్తపు చారలు కనపడడం, ఛాతి ఎక్సరేలో అబ్నార్మాలిటీ ఉండడం వంటి లక్షణాలతో బాధపడుతున్నారో వారందరూ కూడా కఫం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అంతేకాకుండా ఒకవేళ కఫం పరీక్షలో పాజిటివ్ అని నిర్ధారణ అయితే ఆరు నెలల పాటు క్షయ వ్యాధికి సంబంధించిన మందులు అన్ని పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్న ఇంటెన్సిఫైడ్ టీబీ ప్రోగ్రాం కార్యక్రమంపై వైద్యాధికారులకు, అర్బన్ ఆరోగ్య కేంద్రాల సిబ్బందికి అవగాహన కల్పించారు. ఏఎన్ఎంలు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించడం జరిగింది. అంతేకాకుండా లెప్రసీ, ఎయిడ్స్ వ్యాధులపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, టిబి నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎన్ఈపి 2020 లక్ష్యాలకు అనుగుణంగా

# బోధనా పద్ధతులు అవసరం : వీఎస్‌యూ రిజిస్ట్రార్




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా అధ్యాపకులు తమ బోధనా నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత అన్నారు. వీఎస్‌యూ సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన 'జాతీయ విద్యా విధానం 2020 (ఎన్ఈపి)లో ఉపాధ్యాయ విద్యపై దృక్పథాలు' అనే ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఎఫ్‌డిపి) శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని బోధనలో సమర్థవంతంగా వినియోగించినప్పుడే విద్యార్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు అధ్యాపకుల వృత్తిపరమైన సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ద్రావిడ విశ్వవిద్యాలయ ఆచార్యురాలు డాక్టర్ ఆర్.యశోద మాట్లాడుతూ.. గణిత బోధనలో లాజికల్ థింకింగ్‌కు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. సాంకేతికతను బోధనలో అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థుల్లో సమస్యలను విశ్లేషించి పరిష్కరించే సామర్థ్యం మరింత మెరుగవుతుందని ఆమె అన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న బీ.ఎడ్ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులకు రిజిస్ట్రార్ డాక్టర్ కే.సునీత చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, పిఎం- ఉష యాక్టివిటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. మధుమతి, సోషల్ వర్క్ విభాగ అధ్యాపకులు డాక్టర్ బి.వి. సుబ్బారెడ్డి, విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్‌వాడీకేంద్రంలో ఘనంగా ప్రీక్రిస్మస్ వేడుకలు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఆర్ పల్లి1 అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ప్రీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పర్యవేక్షణలో సూపర్‌వైజర్ జి.కస్తూరి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్త షేక్ షకీలా ఈకార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు క్రిస్మస్ వేషధారణలతో అందరినీ అలరించారు. సిడిపివో సునీలత చిన్నారులచే క్రిస్మస్ కేక్‌ను కట్‌చేయించి అందరికీ పంచిపెట్టారు. క్రిస్మస్ ప్రాధాన్యతను గురించి సిడిపివో సునీలత అందరికీ వివరించారు. క్రైస్తవులకు ఎంతో పవిత్రమైన పర్వదినం క్రిస్మస్ అని ఆమె పేర్కొంటూ ఏసుక్రీస్తు జీవిత విశేషాలను, ఆయన చూపే దయ,కరుణ,ప్రేమలను గురించి ఆమె వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.



## కోడూరు పిహెచ్‌సిలో 'పల్స్ పోలియో' నిర్వహణపై సమీక్ష



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం పల్స్ పోలియో నిర్వహణపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) రాష్ట్ర కోఆర్డినేటర్ పి.రజిని సమీక్ష నిర్వహించారు. పల్స్ పోలియో రెండు రోజుల కార్యక్రమం తీసుకున్న చర్యలు సిబ్బంది పర్యవేక్షణ తల్లిదండ్రులకు సూచనలు తదితర విషయాలపై మెడికల్ ఆఫీసర్ హేనాను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాల సిబ్బందికి నిర్వహణపై పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రమేష్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఉమర్ స్టాఫ్ నర్స్ సువర్ణదీపిక రూట్ సూపర్వైజర్ ఎం జయరామరాజు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నేత్రదానం - ఆదర్శప్రాయం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రైతుబజార్ వ్యాపారి పిట్టు అంకమ్మ ( 75) బుధవారం తెల్లవారుజామున మెదడు సంభంధిత వ్యాధితో ముసునూరులోని స్వగృహంలో మరణించారు. ఆమె అల్లుడు, బీజేపీ నాయకులు పొన్నగంటి మురళీకృష్ణ టీం సేవియర్స్, రెడ్‌క్రాస్‌కు సమాచారం ఇచ్చి నేత్రదానం చేయించారు. నెల్లూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన కార్నియా రికవరీ స్పెషలిస్ట్ సునీల్ ఆమె నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మనవడు, టీం సేవియర్స్ ప్రతినిధి పొన్నగంటి శాయి ధీరజ్ మాట్లాడుతూ.. తమ అమ్మమ్మ పిట్టు అంకమ్మ నేత్ర, అవయవదానంపై అవగాహన కలిగి ఉండి, తన మరణానంతరం నేత్రాలను దానం చేయమని చెబుతుండేదని, ఆ మేరకు రెడ్‌క్రాస్‌కు నేత్రదాన ప్రతిజ్ఞ పత్రం కూడా అందించిందని అన్నారు. ఆమె కోరికను తీర్చినందుకు, మరో ఇద్దరు కార్నియల్ అంధులకు చూపు కల్పిస్తున్నందుకు గర్విస్తున్నామని అన్నారు. ఆమె భౌతికకాయానికి యూటియఫ్ నాయకులు పొన్నగంటి మాధవరావు, టీం సేవియర్స్ అధ్యక్షులు యన్ ప్రణీత్, రెడ్ క్రాస్ ప్రతినిధులు డి.రవిప్రకాష్, కలికి శ్రీహరి రెడ్డి, పలువురు బీజేపీ నాయకులు, పూర్వ ఏబీవీపీ నాయకులు, టీం సేవియర్స్ సభ్యులు నివాళులు అర్పించారు. ఆమె నేత్రదానం ఆదర్శప్రాయం అని, ఇది కావలి రెడ్‌క్రాస్ ద్వారా జరిగిన 157వ నేత్రదానమని, కావలి రెడ్‌క్రాస్ నేత్రదాన విభాగ కన్వీనర్ ఇలింద్ర శ్రీవాణి తెలిపారు.

## జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ పర్యటన




**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి.గంగాభవాని మెంత తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రజల పరిస్థితులను తెలుసుకునేందుకు బుధవారం తోటపల్లి గూడూరు మండలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నరుకూరు గ్రామపంచాయతీతో పాటు కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని రవీంద్ర నగర్, మల్లికార్జునపురం ప్రాంతాలను పరిశీలించారు.తుఫాన్ సమయంలో ఆశ్రయం పొందిన ఎస్టీ కుటుంబాలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులతో మాట్లాడారు. వారి నివాస పరిస్థితులు, రోడ్లు, డ్రైనేజీ, ఇతర మౌలిక వసతుల అవసరాలపై వివరాలు సేకరించారు. అనంతరం ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న కంపోస్ట్ పిట్లు, గోశాలల పనులను పరిశీలించి పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి, ఉపాధి హామీ పథకం అధికారులు, తోటపల్లి గూడూరు మండల ఉపాధి హామీ అధికారి జ్యోతి రెడ్డి సహా సిబ్బంది, స్థానిక టిడిపి నాయకుడు తాళ్లూరు జీవరత్నం ప్రజలు పాల్గొన్నారు.

## సెయింట్‌మేరీస్ స్కూల్లో ప్రీక్రిస్మస్ వేడుకలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్‌మీడియం ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రీక్రిస్మస్ వేడుకలను ఘనంగా కోలాహలంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పలువురు విద్యార్థుల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు బాగా అలరించాయి. విద్యార్థుల కేరింతల నడుమ ఈ వేడుకలను నిర్వహించారు. క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. ఈసందర్భంగా పలువురు పేదలకు నిత్యావసరసరుకులు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్‌మేరీస్‌స్కూల్ కరస్పాండెంట్ ఫాతిమామేరీ, ప్రిన్సిపాల్ సిస్టర్ ఏస్టర్‌ఫ్లోరామేరీ, చర్చి ఫాదర్ ఆర్లానందం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపులిని ఘాట్ రోడ్డులో గుర్తించిన వాహనదారులు

● భయబ్రాంత్రలకు గురవుతున్న కొండకింద గ్రామాల ప్రజలు ● అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి-బండగానిపల్లి ఘాట్ రోడ్డులోని కనం బావి సమీపాన పెద్దపులి సంచరిస్తోంది. మంగళవారం రాత్రి ఉదయగిరి పట్టణం నుంచి స్వగ్రామాలకు వెళుతున్న వాహనదారులు రహదారిపైన పడుకుని సేదతీరుతున్న పెద్దపులిని గుర్తించారు. దీంతో వారు భయభ్రాంతులకు గురైన అక్కడే ఉండిపోయారు. కొద్దిసేపు తరువాత పెద్దపులి పక్కనే ఉన్న అడవిలోకి వెళ్లిపోవడంతో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని అక్కడ నుంచి స్వగ్రామాలకు వెళ్లిపోయారు. బుధవారం పలు గ్రామాలకు చెందిన వారు పెద్దపులి కనిపించిన ప్రాంతానికి చేరుకుని అక్కడ ఉన్న పాదముద్రలు, పెంటికలు గుర్తించి అటవీ శాఖాధికారులకు సమాచారం అందించారు.

**అధికారుల పరిశీలన :** సమాచారం అందుకున్న ఉదయగిరి రేంజ్ అధికారి బీఎస్ కుమారరాజా తన సిబ్బందితో కలిసి పెద్దపులి సంచరించిన ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ పులి పాదముద్రలను పరిశీలించి కొలతలు సేకరించారు. అలాగే పులి సేదతీరిన ప్రాంతాన్ని పరిశీలించారు. పెంటికలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సేకరించిన వాటిని ల్యాబ్కు పంపనున్నట్లు ఆయన తెలిపారు. కొండకింద గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి సమయాల్లో ఎవరూ బయటకు రావద్దని సూచించారు. పులిని గుర్తించేందుకు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

**భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు :** వెలుగొండ అడవుల్లో పెద్దపులి సంచరిస్తుండడంతో కొండకింద గ్రామాల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆటవీ ప్రాంతానికి సమీపాన గ్రామాల ఉండడం. దట్టమైన అడవుల గుండా రహదారులు వెళుతుండడంతో ఇటు ప్రజలు, అటు



వాహనదారులు హడలిపోతున్నారు. దీంతోపాటు మెట్టప్రాంతం కావడంతో ఇక్కడ ప్రజలు అధికంగా మూగజీవాలపై ఆధారపడి జీవిస్తుంటారు. మూగ జీవాల మేపుకునేందుకు నిత్యం వారు అడవుల్లో సంచరిస్తుంటారు. ఈ సమయంలో పెద్దపులి దాడికి ఎక్కడ గురవుతామోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్రమత్తంగా ఉండాలి. ఘాట్ రోడ్డు సమీపంలోని వెలుగొండ అడవుల్లో పెద్దపులి సంచరిస్తుండడంతో కొండకింద గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉదయగిరి సీఐ ఎన్.వెంకటరావు, ఎస్ఐ ఇంద్రసేనా రెడ్డిలు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాత్రి వేళల్లో గ్రామ శివారు ప్రాంతాలు, అప్రోచ్ రోడ్ల వెంట సంచరించరాదని, ఘాట్ రోడ్డు మీద ప్రయాణాలు సాగించరాదన్నారు. రైతులు రాత్రి సమయాల్లో పొలాలకు వెళ్లరాదన్నారు. ఏదైనా అత్యవసర సందర్భం, పులి సంచారం ఉంటే పోలీసు వారికి లేదా 112కు సమాచారం అందించాలని వారు కోరారు.

# కంచి కామకోటి పీఠాధిపతితో మర్యాదపూర్వక భేటీ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడలోని ప్రసిద్ధ, పురాతన ఆలయ ఈఓ, ధర్మకర్త మండలి చైర్మన్ అశోక్ రెడ్డి, ధర్మకర్త మండలి సభ్యులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి తమిళనాడు రాష్ట్రం కంచిలో ఉన్న కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ఆధ్యాత్మిక భేటీ సందర్భంగా జొన్నవాడ ఆలయానికి సంబంధించిన ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాలు, భక్తులకు కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, అలాగే రానున్న రోజుల్లో చేపట్టబోయే విశేష పూజలు, యాగాలు, ధార్మిక సభలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి సవివరంగా వివరించారు. దీనికి స్పందించిన పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి జొన్నవాడ ఆలయానికి ఉన్న ప్రాచీన చరిత్ర, ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. భక్తుల విశ్వాసానికి నిలువెత్తు ప్రతీకగా నిలుస్తున్న జొన్నవాడ ఆలయ అభివృద్ధికి తన ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఆలయ సంప్రదాయాలు, ఆగమ శాస్త్రాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించాలంటూ విలువైన సూచనలు అందించారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి, ధర్మకర్త మండలి చైర్మన్, ధర్మకర్త సభ్యులు, వారి కుటుంబ సభ్యులు కలిసి స్వామివారి ఆశీర్వచనాన్ని స్వీకరించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు వస్త్రాల పంపిణీ



**కావలి, మేజర్‌న్యూస్ :** ప్రీ క్రిస్మస్ పండుగ సందర్భంగా బుధవారం స్థానిక కో-ఆపరేటివ్ కాలనీ కాలనీలో జర్నలిస్టు గర్రె వెంకటేశ్వర్లు కుచల కుమారి దంపతులు ప్రీ క్రిస్మస్ కేకును కట్ చేశారు. అక్కడికి వచ్చిన కార్మికులకు ప్రజలకు పంచిపెట్టడం జరిగింది. కావలి మున్సిపాలిటీలు పని చేస్తున్న పారిశుద్ధ్య 200 మంది పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు. స్త్రీలకు చీరలు, పురుషులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్ట్ ఎం.కోటేశ్వరరావు శ్రీ సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ బీబావలి, శ్రీనివాస కాలేజీ ప్రిన్సిపల్ అశోక్ టిడిపి నాయకులు పోతుగంటి శ్రీకాంత్, మునిసిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ బషీర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కలిగి శ్రీనివాస్ రెడ్డి, గర్రె వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొని పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. క్రిస్మస్ పండుగ సందర్భంగా ముందు రోజు ప్రీ క్రిస్మస్ వేడుక నిర్వహించి ప్రత్యేకంగా పేదలకు వస్త్రదానం, అన్నదానం 200 మంది మున్సిపల్ కార్మికులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొని, జయప్రదం చేసిన, ముఖ్య అతిథులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దాదాపు 300 మందికి భోజనం ఏర్పాటు చేశారు.

## నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు : ఎమ్మెల్యే కాకర్ల



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ క్రిస్మస్ శుభాకాంక్షలు బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ రోజున మీకొరకు రక్షకుడు జన్మించాడు – అనే పవిత్ర వాక్యం ద్వారా క్రీస్తు ప్రభువు జన్మ మానవాళికి శాంతి, ప్రేమ, ఆశలను అందించింది. శాంతి మీకు కలుగునుగాక అనే క్రీస్తు సందేశం ప్రతి ఒక్కరి హృదయంలో నిలిచి, సమాజంలో సోదరభావం, కరుణ, మానవత్వం పెంచింది. ఈ పవిత్ర క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, శ్రేయస్సు, సుఖసంతోషాలు కలగాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకుంటూ.. ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, శాంతియుత వాతావరణంలో క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలన్నారు.

## శ్రీరామ పట్టాభిషేక అవతారంలో రంగడు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలో వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు బుధవారం పగల్ పత్తు ఉత్సవాలలో భాగంగా సాయంత్రం 5వ ఉత్సవం అయిన శ్రీరామ పట్టాభిషేకం అవతారంలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ రంగనాథ స్వామి వారు కనివిందు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకు ఉభయదాత "కీ.శే.చుండూరు రామయ్య, చుండూరు వారి వారసులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంకు ఆలయ ఈఓ. ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, దేవస్థాన సిబ్బంది కార్యక్రమం నందు పాల్గొనడం జరిగింది.

## 32వ డివిజన్‌లో పర్యటించిన కమిషనర్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ నగర పర్యటనలో భాగంగా స్థానిక 32వ డివిజన్ నేతాజీ నగర్ ప్రాంతంలోని భవన నిర్మాణాన్ని అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. నిర్మాణానికి సంబంధించి నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులను విచారించారు. అనుమతులు పూర్తిస్థాయిలో పొందే వరకు భవన నిర్మాణాన్ని నిలిపివేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు : మంత్రి ఆనం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవులకు రాష్ట్ర దేవాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కరుణామయుడు, లోకరక్షకుడు ఏసుప్రభువు జన్మించిన పర్వదినంనాడు క్రిస్మస్ వేడుకలను రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. శాంతి, దయ, ధర్మం, న్యాయం, అహింస, పరోపకారం వంటి ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని ఆయన పేర్కొన్నారు. క్రీస్తు చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ పయనిస్తూ ఉన్నతమైన జీవితాన్ని కొనసాగించాలని మంత్రి ఆనంకోరారు. క్రిస్టియన్ల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధికప్రాధాన్యత ఇస్తుందని, రాష్ట్రాన్ని సుపరిపాలనవైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై, రాష్ట్ర ప్రభుత్వంపై ఏసుప్రభువు కరుణాకటాక్షాలు మెండుగా ఉండాలని మంత్రి రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు.

## క్రీస్తు జీవితం మానవాళికి గొప్పసందేశం

▶ మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఏసు క్రీస్తు జీవితం మానవాళికి గొప్ప సందేశమని ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రేమ, కరుణ, దయ, త్యాగం, దాతృత్వం వంటివాటి ద్వారా శాంతియుత మార్గాన్ని ప్రభువు ఏసుక్రీస్తు మానవాళికి అందించారని విక్రమ్‌రెడ్డి పేర్కొంటూ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జీసెస్ జీవితం ద్వారా సన్మార్గానికి బాటలు వేశారని, ఆయన బోధనలు ఆచరణీయమని, క్రిస్మస్ అందరిలోనూ సంతోషం నింపాలని ఆయన కోరారు. కరుణామయుడైన ప్రభువు ఏసు దీవెనలు అందరికీ లభించాలని, ఈక్రిస్మస్ అందరికీ సంతోషాన్ని, ప్రశాంతతను పంచాలని విక్రమ్‌రెడ్డి ఆకాంక్షించారు.